COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,

తేది : **24 ఏప్రిల్, 2023.**

# ప్రజా ధనాన్ని హిందూజా కంపెనీకి చెల్లించవద్దు

ఇప్పటికే 800 కోట్ల రూపాయలు డిస్కాముల నుండి పొందిన హిందూజా కంపెనీ మరో 2000 కోట్ల రూపాయలకు పైగా దొడ్డిదారిన సంపాదించాలని ప్రయత్నిస్తుండడం గర్హనీయం. ఇప్పటికే విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ తీర్పులో కేవలం ఉత్పత్తి చేసిన విద్యుత్‌కే రూ.4.88 పైసలు చెల్లించాలని ఇంకేమీ అవసరం లేదని తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం డిస్కాంల ద్వారా 800 కోట్లు అప్పగించింది. హిందూజా కంపెనీ తనకు మరో 1600 కోట్లు చెల్లించాలని తాజాగా ఏపిఈఆర్‌సిని కోరినట్లు వార్తలొచ్చాయి. ఆ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించరాదని, విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్‌సి) తిరస్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. హిందూజా కంపెనీకి ఏ పేరుతో కట్టబెట్టినా అంతిమంగా ఆ భారాన్ని ప్రజలే మోయాలి. ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు పెరిగి, ట్రూఅప్ ఛార్జీల పేరిట భారం వేసిన ప్రభుత్వం ఈ హిందూజా పేరుతో మళ్ళీ వడ్డించడాన్ని తిరస్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి